# గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (APERC)వారి సమక్షంలో

డి.నం. 11-4-660, 4వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, హైదరాబాద్-500004

## ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ - (APTransco)

## బహిరంగ ప్రకటన

ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (APTransco) 30.11.2023 నాటికి లైసెన్స్ నం. 1/2000 కలిగి ఉండి, 5వ కంట్రోల్ పీరియడ్ (FY2024-25 నుండి FY 2028-29) కోసం తమ ట్రాన్స్‌మిషన్ వ్యాపారం మరియు SLDC కార్యకలాపాల కోసం ప్రతిపాదిత టారిఫ్ (FPT) ((ట్రాన్స్‌మిషన్ టారిఫ్) కోసం ఫైలింగ్ మరియు మల్టీ ఇయర్ ఆగ్రిగేట్ రెవెన్యూ రిక్వైర్‌మెంట్ (ARR) ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (APERC) సమక్షంలో దాఖలు చేయబడిందని అందరికీ ఇందుమూలంగా తెలియజేయడమైనది. తమ ట్రాన్స్‌మిషన్ వ్యాపారం మరియు SLDC కార్యకలాపాల కోసం ఈ ఫైలింగ్స్ వరుసగా OP No.s 77 మరియు 78 ఆఫ్ 2023లో గౌరవనీయ కమిషన్‌చే రికార్డ్‌లోకి తీసుకోబడినవి.

2. ఫైలింగ్స్ కాపీలు చీఫ్ జనరల్ మేనేజర్ (కమర్షియల్ & లీగల్) కార్యాలయం, APTRANSCO 1వ అంతస్తు, విద్యుత్ సౌధ, గుణదల, విజయవాడ-520004 వద్ద మరియు విశాఖపట్నం, విజయవాడ & కడప వద్ద గల చీఫ్ ఇంజినీర్స్ /జోన్స్ కార్యాలయాలలో మరియు విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమండ్రి, ఏలూరు, కడప, కర్నూల్, తిరుపతి, అనంతపూర్ వద్ద గల సూపరింటెండింగ్ ఇంజినీర్స్ OMC/O & M కార్యాలయాలలో కూడా లభిస్తాయి. ఆసక్తి గల వ్యక్తులు సదరు కార్యాలయాలలో వేటిలో అయినా కార్యాలయ వేళలలో ఉచితంగా సదరు ఫైలింగ్స్‌ను తనిఖీ చేసుకోవచ్చును/చదువుకోవచ్చును మరియు వాటిని నోట్ చేసుకోవచ్చును. ఈ ప్రతిపాదనలు **www.aptransco.co.in** లో లభిస్తాయి మరియు వాటిని **www.aperc.gov.in** నుండి యాక్సెస్ చేసుకోవచ్చును. ఈ ఫైలింగ్స్ కాపీని రూ.100/- (SBI, కమర్షియల్ బ్రాంచ్ గుణదల, విజయవాడ వద్ద చెల్లించబడేలా పే ఆఫీసర్/APTRANSCO పేరున DD/ నగదు/ఆన్‌లైన్ బ్యాంక్ ట్రాన్స్‌ఫర్) చెల్లించి ప్రచురణ తేదీ నుండి పైన తెలిపిన కార్యాలయాల నుండి పొందవచ్చును. ఇంగ్లీష్ మరియు తెలుగులో మల్టీ ఇయర్ ARR మరియు FPT సమ్మరీని కూడా కాపీకి **రూ. 10/-** (నగదు/ఆన్‌లైన్ బ్యాంక్ ట్రాన్స్‌ఫర్) చెల్లించి పొందవచ్చును.

3. ఈ ఫైలింగ్స్‌పై ఏవైనా అభిప్రాయాలు/అభ్యంతరాలు/సూచనలు ఉంటే మద్దతు మెటీరియల్‌తోపాటు **08.01.2024న సా.5.00 గం.లకు** లేదా ఆలోగా స్వయంగా కానీ, ఇ-మెయిల్ ఐడి : **rac.ap2014@gmail.com**కి కానీ, రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ చీఫ్ జనరల్ మేనేజర్ (కమర్షియల్ & లీగల్, APTRANSCO, 1వ అంతస్తు, విద్యుత్ సౌధ, గుణదల, విజయవాడ-520004 వారికి లేదా పైన తెలిపిన కార్యాలయాలకు చేరేలా పంపవచ్చును. వాటి కాపీని కమిషన్ సెక్రటరీ, APERC వారికి ఇ-మెయిల్ ద్వారా లేదా పైన తెలిపిన హెడ్డింగ్‌లోని చిరునామాకి పోస్టు ద్వారా పంపవచ్చును. అభిప్రాయాలు/ అభ్యంతరాలు/సూచనలపై తగు విధంగా సంతకం చేయాలి మరియు సూచనలు/అభ్యంతరాలు/సలహాలపై పంపే వ్యక్తి(లు) పూర్తి పేరు మరియు పోస్టల్ చిరునామా ఉండవలెను. అభిప్రాయాలు/అభ్యంతరాలు/సూచనలు ఏదేని సంస్థ లేదా ఎంటిటీ తరపున దాఖలు చేస్తే, వారు ఆర్గనైజేషన్ లేదా ఎంటిటీ పేరును పేర్కొనవలెను. అభ్యంతరం తెలిపే వ్యక్తి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్వయంగా తెలుపదలిస్తే, దానిని కూడా నిర్దిష్టంగా తెలియజేయవలెను. అభిప్రాయాలు/అభ్యంతరాలు/సూచనలు ఓవర్‌లీఫ్‌గా దిగువ తెలిపిన స్టేట్‌మెంట్ ద్వారా జతపరచబడాలి.

| సంప్రదించవలసిన నంబరు తో అభ్యంతరం తెలిపే వ్యక్తి పేరు & పూర్తి చిరునామా (వాట్సాప్ నం. & ఇ-మెయిల్ ఐడి) | అభిప్రాయం (లు)/ అభ్యంతరం(లు) సూచన (లు) యొక్క సంక్షిప్త వివరణ | ... ప్రతిపాదనలపై అభ్యంతరాలు (APTRANSCO & APSLDC అభ్యంతరం తెలిపే వ్యక్తిచే దాఖలు చేయబడాలి) | APTRANSCO కార్యాలయం వద్ద అభ్యంతరం కాపీ/డెలివరీ రుజువు జతచేయబడింది (అవును/లేదా) | అభ్యంతరం తెలిపే వ్యక్తి స్వయంగా వినాలకుంటున్నారా (అవును/కాదు) అవును అయితే, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్వయంగా అతను/ఆమె తమ విజ్ఞప్తులను ఎక్కడ దాఖలు చేయాలనుకుంటున్నారో సదరు DE/EE కార్యాలయం పేరును తెలియజేయండి |
|---|---|---|---|---|
| | | | | |

గమనిక: గడువు తేదీ తర్వాత అందిన అభ్యంతరాలను కమిషన్ పరిశీలించదు.

4. APTRANSCO ద్వారా ప్రతిపాదించబడిన 5వ కంట్రోల్ పీరియడ్ (FY 2024-25 నుండి FY 2028-29) కొరకు ARR మరియు ప్రతిపాదిత టారిఫ్‌లు దిగువ ఇవ్వబడినవి

ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ 5వ కంట్రోల్ పీరియడ్ (FY 2024-25 నుండి FY 2028-29 కొరకు APTRANSCO యొక్క ట్రాన్స్‌మిషన్ వ్యాపారం కోసం ప్రతిపాదిత టారిఫ్

**A) ARR/ ట్రాన్స్‌మిషన్ చార్జీలు**

| క్ర.సం | ప్రామాణికం | యూనిట్ | 2024-25 | 2025-26 | 2026-27 | 2027-28 | 2028-29 |
|---|---|---|---|---|---|---|---|
| 1 | పూర్తి రెవెన్యూ ఆవశ్యకత | INR కోట్లు | 4041.05 | 4633.66 | 5179.57 | 5527.27 | 5922.62 |
| 2 | స్టేట్ పీక్ డిమాండ్ | MW | 15,226 | 16,256 | 17,831 | 18,805 | 19,913 |
| 3 | ట్రాన్స్‌మిషన్ ఛార్జీలు | INR/KW/నెల | 221.17 | 237.54 | 242.06 | 244.93 | 247.85 |

**B) ట్రాన్స్ మిషన్ నష్టం తగ్గింపు మార్గం**

| క్ర.సం | వివరాలు | 2024-25 | 2025-26 | 2026-27 | 2027-28 | 2028-29 |
|---|---|---|---|---|---|---|
| 1 | ట్రాన్స్‌మిషన్ నష్టం (%) | 2.75 +/-0.3 | 2.75 +/-0.3 | 2.70 +/-0.3 | 2.70 +/-0.3 | 2.70 +/-0.3 |

**C) మూలధనం పెట్టుబడి**

| క్ర.సం | వివరాలు | 2024-25 | 2025-26 | 2026-27 | 2027-28 | 2028-29 |
|---|---|---|---|---|---|---|
| 1 | మూలధనం పెట్టుబడులు (రూ.కోట్లలో) | 3,955.29 | 3,064.41 | 2,658.01 | 3,065.68 | 2,986.02 |

ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్
5వ కంట్రోల్ పీరియడ్ అంటే (FY 2024-25 నుండి FY 2028-29) కొరకు APTRANSCO యొక్క SLDC కార్యకలాపం కోసం ప్రతిపాదిత టారిఫ్

**A) ARR/SLDC వార్షిక రుసుము**

| క్ర.సం | వివరణ | 2024-25 | 2025-26 | 2026-27 | 2027-28 | 2028-29 |
|---|---|---|---|---|---|---|
| 1 | పూర్తి రెవెన్యూ ఆవశ్యకత (రూ.కోట్లలో) | 110.32 | 125.85 | 144.27 | 156.96 | 171.78 |
| 2 | కెపాసిటీ (MW) | 24480 | 28816 | 29800 | 31250 | 31220 |
| 3 | ఆపరేటింగ్ చార్జీలు (రూ./MW/నెల) | 2631.06 | 2339.85 | 2534.40 | 2483.47 | 2563.53 |
| 4 | వార్షిక రుసుము (రూ./MW/సం॥) | 13492.65 | 15595.50 | 18000.00 | 20425.60 | 24260.09 |

**B) మూలధనం పెట్టుబడి**

| క్ర.సం | వివరాలు | 2024-25 | 2025-26 | 2026-27 | 2027-28 | 2028-29 |
|---|---|---|---|---|---|---|
| 1 | మూలధనం పెట్టుబడులు (రూ.కోట్లలో) | 72.149 | 37.131 | 6.282 | 6.343 | 6.305 |

5. ఫైలింగ్స్‌కు సంబంధించి తమ ఉద్దేశ్యాలు/అభ్యంతరాలు/సూచనలు దాఖలు చేసేందుకు రాష్ట్రంవ్యాప్తంగా ఉన్న స్టేక్ హోల్డర్స్ అందరి కొరకు అవకాశం కల్పించేందుకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బహిరంగ విచారణలను కమిషన్ నిర్వహిస్తుంది. అన్ని DISCOMs, APTRANSCO మరియు APSLDC నుండి OPs/filings ను 29.01.2024 నుండి 31.01.2024 వరకు ప్రతిరోజు ఉదయం 10.30 గం. నుండి మ.1.00 గం. వరకు మరియు మ.2.00 గం. నుండి సా.4.30 గం. వరకు కమిషన్ విచారిస్తుంది. విచారణ జరిగే ప్రతిరోజు షెడ్యూలు దిగువ తెలిపిన విధంగా ఇవ్వబడినది.

| | |
|---|---|
| **29.01.2024 (సోమవారం)** | |
| ఉ.10.30 గం. నుండి 10.35 గం. వరకు | కమిషన్ సెక్రటరీచే ప్రారంభ రిమార్కులు |
| ఉ.10.35 గం. నుండి 10.40 గం. వరకు | గౌ॥చైర్మన్, APERC చే రిమార్కులు |
| ఉ.10.40 గం. నుండి 11.45 గం. వరకు | DISCOMs & APTRANSCO చే సమర్పణ |
| ఉ.11.45 గం. నుండి మ.1.00 గం. వరకు | ప్రజల ఉద్దేశ్యాలు/అభ్యంతరాలు/సూచనలు |
| మ.1.00 గం. నుండి మ.2.00 గం. వరకు | భోజన విరామం |
| మ.2.00 గం. నుండి సా.4.30 గం. వరకు | ప్రజల ఉద్దేశ్యాలు/అభ్యంతరాలు/సూచనలు |
| **30.01.2024 (మంగళవారం)** | |
| ఉ.10.30 గం. నుండి మ.1.00 గం. వరకు | ప్రజల ఉద్దేశ్యాలు/అభ్యంతరాలు/సూచనలు |
| మ.1.00 గం. నుండి మ.2.00 గం. వరకు | భోజన విరామం |
| మ.2.00 గం. నుండి సా.4.30 గం. వరకు | ప్రజల ఉద్దేశ్యాలు/అభ్యంతరాలు/సూచనలు |
| **31.01.2024 (బుధవారం)** | |
| ఉ.10.30 గం. నుండి మ.1.00 గం. వరకు | ప్రజల ఉద్దేశ్యాలు/అభ్యంతరాలు/సూచనలు |
| మ.1.00 గం. నుండి మ.2.00 గం. వరకు | భోజన విరామం |
| మ.2.00 గం. నుండి మ.3.00 గం. వరకు | ప్రజల ఉద్దేశ్యాలు/అభ్యంతరాలు/సూచనలు |
| మ.3.00 గం. నుండి సా.4.30 గం. వరకు | DISCOMs & APTRANSCOచే సమాధానాలు |

**గమనిక:** స్టేక్‌హోల్డర్స్ పాల్గొనుట మరియు ప్రతిస్పందనపై ఆధారపడి ప్రతిరోజు షెడ్యూలు మారవచ్చును మరియు అవసరమైతే మరో రోజు అంటే 01.02.2024న బహిరంగ విచారణలు నిర్వహించబడును.

6. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారించగోరు ఆసక్తి గల వ్యక్తులు ఆ విషయాన్ని APTRANSCO కు తగినంత ముందుగా తెలియచేస్తూ తమ ఉద్దేశ్యాలు/అభ్యంతరాలు/సూచనలు సమర్పించుటకు వారు ఉద్దేశిస్తున్న DISCOM యొక్క ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్/ డివిజనల్ ఇంజినీర్ కార్యాలయం పేరు మరియు తేదీని సూచిస్తూ కమిషన్‌కు కూడా కాపీ పంపాలి

7. తమ ఉద్దేశ్యాలు/అభ్యంతరాలు/సూచనలు సమర్పించుటకు నమోదు చేసుకున్న వ్యక్తుల పేర్ల రోజువారి జాబితాను కమిషన్ తమ వెబ్‌సైట్‌లో ఉంచుతుంది.

8. APTRANSCO ఫీల్డులోని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సంబంధిత DISCOM కు చెందిన EE/DE కార్యాలయంలో హాజరు కావచ్చును.ఏదేని విచారణ రోజున స్వయంగా తమ విజ్ఞప్తులను చేసేందుకు తమ అభిప్రాయాన్ని గతంలో తెలియచేయని వ్యక్తుల నుండి ఎవరేని DE/EE కార్యాలయాలకు అభ్యర్థనలు అందితే సంబంధిత DE/EE నమోదైన వ్యక్తుందరినీ విచారించిన తరువాత విచారణ తేదీన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కమిషన్‌కు ఆ విషయాన్ని తెలియచేస్తారు. కమిషన్ అనుమతిస్తే అట్టి వ్యక్తులు తమ విజ్ఞప్తులను దాఖలు చేయవచ్చు. DISCOM ల సహకారంతో APTRANSCO వారు సంబంధిత EE/DE కార్యాలయానికి వెళ్లనవసరం లేకుండా తమ ఇళ్లు/కార్యాలయాల నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తమ అభ్యంతరాలను సమర్పించేందుకు సాధారణ ప్రజలకు వీలు కలిగేలా మీటింగ్ లింక్‌ను అందిస్తారు మరియు దానిని వార్తా పత్రికలలో ప్రచురిస్తారు.

9. బహిరంగ విచారణలు జరిగే అన్ని రోజులలో విశాఖపట్నం వద్ద APEPDCL కాన్ఫరెన్స్ హాల్‌లో కమిషన్ వారు ఉంటారు.

10. బహిరంగ విచారణలు ప్రత్యక్ష ప్రసారం చేయబడతాయి. ప్రత్యక్ష ప్రసారం చూసే పద్ధతి మరియు విధానం ప్రింట్/ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విడిగా ప్రచురించబడును.

తేది: 11-12-2023
ప్రదేశం: విజయవాడ

చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
APTRANSCO

DIPR RO No.2529PP/CL/Advt/1/1/2021-22, Dt: 08.12.2023